క్లుప్తంగా

ఎల్లమ్మ ఆలయంలో జానారెడ్డి పూజలు

హాలియా : అనుముల మండలంలోని కొత్తపల్లిలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ సీఎల్పీనేత జానారెడ్డిని కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రమణారెడ్డి, అలుగుల బ్రహ్మానందరెడ్డి, కోటా నాగిరెడ్డి, ఉడ్తూరి కోటిరెడ్డి, కనరాజు కొండల్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

పేపర్ లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలి

కొండమల్లేపల్లి : టీఎస్‌పీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబంధించి ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు యేకుల సురేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్లు వెలువడిన తరుణంలో పేపర్ లీకేజీతో నిరుద్యోగులు తీవ్ర నిరాశతో పాటు నమ్మకాన్ని కోల్పోయే పరిస్థితి నెలకొందని తెలిపారు.

పేదలందరికీ ఉచిత వైద్యం అందించాలి

వేములపల్లి : రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా విద్యా, వైద్యం అందించాలని ఉచిత విద్యా, వైద్యం సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ అన్నారు. 159రోజులు 15900 కిలోమీటర్ల చైతన్య యాత్ర వేములపల్లి మండల కేంద్రానికి చేరుకోగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 292 ఆసుపత్రుల్లోనే ఆరోగ్య శ్రీ అమలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్షరాస్యత సాధించిన దేశాలన్నీ అగ్ర రాజ్యాలుగా అభివృద్ధిలో ముందుకు పోతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి అమరారపు వెంకట్, జిల్లా అధ్యక్షుడు మోదుగు మధుసూదన్ తదతరులు ఉన్నారు.

లెవీని త్వరితగతిన పూర్తి చేయాలి

కొండమల్లేపల్లి : లెవీని త్వరిత గతిన పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని మిల్లులలో, ధాన్యం నిల్వలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది ఇచ్చిన ధాన్యం లెవీ బియ్యంగా భారత ఆహార సంస్థకు పంపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు నిర్ణీత గడువులోగా లెవీ ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

అడవిదేవులపల్లి : మండలంలోని గోన్యతండా అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ సైదమ్మస్వామి, డాక్టర్ నిపున్‌లు ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, శాంతచ సక్రి పాల్గొన్నారు.

ముకుందాపురంలో 'కంటి వెలుగు' శిబిరం

నిడమనూరు : మండలంలోని ముకుందాపురంలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరం అయిన వారికి కళ్ల అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాదవ్‌కుమార్, సర్పంచ్ కేశ శంకర్, ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాం అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ నూకల వెంకటరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఎస్‌కే లీం, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న చేపట్టిన 'చలో ఢిల్లీ' ని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. శుక్రవారం స్థానిక పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అడ్డా వద్ద 'చలో ఢిల్లీ' కరపత్రాలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి, బిఎం.నాయుడు, సైదులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గేదెలు మృతి

మాడుగులపల్లి : మండలంలోని ఆగామోత్కురు గ్రామంలో పిడుగుపాటుకు రెండు గేదెలు మృతి చెందాయి. వివరాలు ఇలా.. గ్రామానికి చెందిన రైతు బంటు సతీష్ తన ఇంటి ఆవరణలోని పశువుల పాకలో గేదెలను ఉంచాడు. శుక్రవారం తెల్లవారుజామున ఈదురుగాలులతో భారీ వర్షం మొదలైంది. ఉరుములు, మెరుపులతో పాకపై పిడుగుపడడంతో రెండు గేదెలు మృత్యువాతపడ్డాయి. రూ.లక్ష నష్టపోయినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని కోరాడు.

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

- చింతపల్లిలో కనుమరుగవుతున్న ప్రకృతి సంపద
- ఒకే వే బిల్లుతో అనుమతులకు మించి రవాణా
- కొరవడిన సంబంధిత అధికారుల పర్యవేక్షణ



కెనాల్ వద్ద అక్రమంగా మట్టి తవ్వకాలు



టిప్పర్‌లో తరలుతున్న మట్టి

చింతపల్లి : మండలంలో మొరం మట్టి అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి.. ఒకే వే బిల్లుతో పలుమార్లు రవాణా చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. కాసులకు కక్కుర్తి పడి కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారు. దీంతో సర్కారు భూములు, కాలువలు బొందలగడ్డలుగా మారుతున్నాయి. ప్రకృతి సంపద కనుమరుగవుతుంది.

జోరుగా మట్టి వ్యాపారం

మండలంలో మొరం మట్టి వ్యాపారం జోరుగా సాగుతుంది. ఎన్ని నిబంధనలు అమలు చేసినా అక్రమ తవ్వకాలు ఆగడం లేదు. యథేచ్ఛగా తోడేస్తూ ప్రకృతి సంపదను కొల్లగొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. తాత్కాలిక అనుమతులు తీసుకోని లెక్కకు మించి తవ్వకాలు చేస్తున్నారు. ఒకే వే బిల్లు మీద మట్టి మొరం తరలిస్తున్నారు. తాత్కాలిక అనుమతుల పేరిట నామమాత్రపు డబ్బులు చెల్లించి ప్రకృతి వనరులను కొల్లగొడుతున్నారు. అధికారులు తనిఖీ చేసే సమయంలో పాత వే బిల్లు చూపిస్తూ తప్పించుకుంటున్నారు. ఎవరైనా పట్టుకుంటే ప్రజాప్రతినిధులు, అధికారులకు చెప్పి వాహనాలు విడిపించుకుంటున్నారు. దీంతో మండలంలో అక్రమ మొరం తరలింపు వ్యాపారం జోరందుకున్నా అధికారులు మాత్రం ఒత్తిళ్లతో చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన డిండి–ఎత్తిపోతల పథకంలో భాగంగా కిష్టరాంపల్లి, కుర్రంపల్లి వద్ద తీసిన కెనాల్ మట్టిని కూడా ఇష్టారాజ్యంగా రవాణా చేస్తున్నారు.

కుర్మేడు అడ్డాగా వ్యాపారం

మండలంలోని కుర్మేడు మాల్ – చింతపల్లి ప్రధాన కూడళ్లకు మధ్యలో ఉండడంతో కుర్మేడుకు సమీపంలోనే కిష్టరాయినిపల్లి, కుర్రంపల్లి గ్రామాలు ఉండడంతో ఆయా గ్రామాల నుంచి అక్రమ మట్టిని మండల కేంద్రంతో పాటు మాల్ పరిసర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇళ్ల నిర్మాణం కొత్త లే–అవుట్ల, మిల్లులు, రోడ్లు, ఇతర నిర్మాణాలకు మొరం మట్టిని తరలిస్తున్నారు. అక్రమంగా తవ్వుతూ భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు. మండలం హైదరాబాద్–నాగార్జునసాగర్ రహదారి పక్కనే ఉండడంతో ఇక్కడ పదుల సంఖ్యలో వెంచర్లు ఉండడం, రియలేస్టేట్ వ్యాపారులు భూములు కొనుగోలు చేసి చదును చేస్తుండడంతో మట్టి వ్యాపారం జోరుగా సాగుతుంది. కొందరు అధికారులకు తెలిసీ తవ్వుతుండగా, మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టలు, ప్రభుత్వ భూములు, అటవీ భూముల్లో తవ్వకాలు చేస్తూ మట్టిని, మొరాన్ని తరలిస్తున్నారు. రాత్రి సమయాల్లో జేసీబీ, ఇటాచి ఇతర యంత్రాలను వినియోగించి తవ్వకాలు చేస్తూ ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు.

చర్యలు తప్పవు

మండలంలో అక్రమ మట్టి వ్యాపారం నిర్వహిస్తే చర్యలు తప్పవు. మండలంలో ఎక్కడా కూడా మట్టి తరలింపునకు అనుమతులు లేవు. మట్టిని తరలిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వాహనాలపై చర్యలు తీసుకుంటాం.

– విశాలాక్షి, తహసీల్దార్, చింతపల్లి

అనుమతుల పేరుతో రవాణా

మండలంలోని కొన్ని గ్రామాల పరిధిలో రైతుల భూముల నుంచి తాత్కాలిక రోడ్లను వేసి తరలిస్తున్నారు. రైతులు అడ్డుకుంటే వారి అసైన్డ్ ల్యాండ్‌లను ఇతరుల పేరు చెప్పి అక్రమదారులు బెదిరిస్తున్నారు. మండల స్థాయి అధికారులు నియంత్రించాల్సిన పట్టించుకోవడం లేదు. అభివృద్ధి పనులకు మట్టి, మొరం అవసరం ఉన్నా అనుమతులు తీసుకున్న మట్టి అక్రమ రవాణా పక్కతోవ పట్టిస్తున్నారు. ప్రభుత్వ భూములు, గుట్టల ప్రాంతాల్లో ఈ వ్యాపారం జోరుగా సాగుతుంది. ఒక్క టిప్పర్‌కు రూ.5వేల నుంచి రూ.6వేలు, ట్రాక్టర్‌కు రూ. వెయ్యి వరకు వసూలు చేస్తున్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ, కొండమల్లేపల్లి మండలాలకు సంబంధించి జీఓ నెం.58ద్వారా మంజూరైన ఇళ్ల పట్టాలను ఆయన అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. నిరుపేదలకు ఇల్లు, ఇంటి స్థలాలను అందజేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ దూదిపాళ్ల రేఖశ్రీధర్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, చిత్రం ప్రదీప్, వస్కుల కాశయ్య, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనకు వచ్చే ఎన్నికల్లో చరమగీతం



మాట్లాడుతున్న బాలునాయక్

డిండి : రాష్ట్రంలో కొనసాగుతున్న నిరంకుశ పాలనకు భవిష్యత్‌లో నిర్వహించే ఎన్నికల్లో చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే, దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నేనావత్ బాలూనాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొల్లనపల్లి, పెద్దతండా, డాఖ్యాతండా, రాఖ్యతండాల్లో నిర్వహించిన హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంర్భంగా దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీ, నిరుద్యోగ భృతి, ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ వంటి హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమైందని మండలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, నాయకులు శ్రీను, లక్పతినాయక్, సిరాజ్‌కాన్, జర్పుల లక్ష్మీ, తేజు, నాగేశ్వరరావు, భద్యానాయక్ ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్



హాలియాలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే భగత్

హాలియా : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మూడో వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా కంటి వెలుగు శిబిరంలో రోగులకు ఏవిధంగా పరీక్షలు జరుగుతున్నాయి, కంటి చూపును యంత్రాల ద్వారా ఎలా నిర్ధారణ చేస్తున్నారు.? ఆపరేషన్లు అవసరమైన వారు రోజుకి ఎంత మంది ఉంటున్నారు తదితర అంశాలను వైద్యులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంధులు లేని తెలంగాణ రాష్ట్రంగా నిర్మించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ రాష్ట్ర మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మున్సిపల్ కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, కోఆప్షన్ సభ్యుడు చాపల సైదులు, నాయకులు రావులపాటి యల్లయ్య, సైదాచారి, బుర్రి మొగులయ్య, కళ్యాణ్, సాంబయ్య, కిశోర్, సురేందర్, అఖిల్, మారయ్య, దుబ్బా డేవిడ్ రాజు, వహిదుల్లా ఖాన్, డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ

వేములపల్లి : మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులో గల శ్రీవేణుగోపాలస్వామి గుట్టకు వెళ్లే రహదారి నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. గ్రామానికి చెందిన చల్లబట్ల సుధాకర్‌సైదమ్మ దంపతుల కుమార్తె, అల్లుడు ఎన్‌ఆర్ఐలు నాగజ్యోతిశ్రీకాంత్‌రెడ్డిలు అందచేసిన రూ.10లక్షలతో గుట్ట వరకు రహదారి నిర్మాణ పనులు, సర్వీస్ రోడ్డు పనులు చేపడుతున్నట్లు గ్రామ పెద్దలు బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దాతల సహకారంతో త్వరలో గుడి పునరుద్ధరణ పనులు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ జితేందర్‌రెడ్డి, గౌరు వెంకటేశ్వర్లు, పెద్దపంగ సైదులు, ఉపసర్పంచ్ కట్టా వెంకటమ్మ మట్టయ్య, బీజేపీ కిసాన్‌మోర్చా నాయకులు పెద మాం వెంకన్న, వెంకటయ్య, వెంకటయ్య, మచ్చ అంజయ్య, చిరుమర్రి నాగయ్య, చల్లబట్ల జగన్‌రెడ్డి, అవుతా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న గ్రామస్తులు

తడకమళ్లకు చేరుకున్న పాదయాత్ర



పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న కల్లు గీత కార్మికులు

మిర్యాలగూడ టౌన్ : కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శుక్రవారం మూడవ రోజు మిర్యాలగూడ మండలం తకడకమళ్ల గ్రామానికి చెరుకుంది. ఈ పాదయాత్రకు కల్లు గీత కార్మికులు ఘన స్వాగతం పలికి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు మాట్లాడారు. కల్లుగీత కార్మికులకు గీతన్న బంధును అమలు చేయాలని, కార్మికులకు రూ.5వేల పింఛన్లు ఇవ్వాలని, గీతన్న బీమా సౌకర్యాన్ని కల్పించాలని, ప్రతి సొసైటికి తాటి, ఈత చెట్లు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో నీరా ప్రాజెక్టును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం మోక్తాల లింగస్వామి, అచ్చాలు, అంజయ్య, కాసాని సత్తయ్య, సైదులు, దనుంజయ, భూపతి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చనగాని సైదమ్మ, నాగమణి, లక్ష్మయ్య, మల్లయ్య, నాగయ్య, యాదగిరి, అనంతుల వెంకన్న, అనంతుల రాంబాబు, దుర్గయ్య, పాలకూరి వెంకన్న తదితరులున్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో సుమారు 20 ఏళ్ల కిందట గ్రామంలో ఇంటి స్థలాలు లేని పేదలకు ప్రభుత్వం కొనుగోలు చేసిన సుమారు రెండెకరాల భూమిని ఇప్పటికీ పేదలకు అందించలేదని వెంటనే అధికారులు పేదలకు పంపిణీ చేయాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి కోరారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో తహసీల్దార్ గణేష్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అన్ని కులాల్లోని నిజమైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి గ్రామ సభ ద్వారా ఎంపిక చేసి పట్టాలను అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చింతల మహేష్‌యాదవ్, నాయకులు సాయియాదవ్ పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

దేవరకొండ(చందంపేట) : జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో అవతకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఏపీడీ శైలజ అన్నారు. అక్టోబర్ 19నుండి మార్చి 22వరకు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రూ.18.40కోట్లతో చేపట్టిన పనులకు సంబంధించి 12వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక శక్రవారం చందంపేట ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కొన్ని రోజులుగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు సేకరించిన వివిధ పనులకు సంబంధించి వివరాలను ప్రజావేదికలో ఉంచారు. శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు సామాజిక తనిఖీ కొనసాగింది. శనివారం నాటికి పూర్తిస్థాయిలో నివేదికలను పరిశీలించి తుది నివేదిక వెల్లడిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్, విజిలెన్స్ అధికారి ఫయాజుద్దీన్, ఎంపీపీ పార్వతీ, ఎంపీడీఓ రాములునాయక్, ఏపీఓ రవీందర్ పాల్గొన్నారు.

గ్రూపు–1 రద్దు.. నిరుద్యోగుల విజయం



హాలియాలో సంబురాలు జరుపుకుంటున్న బీఎస్పీ నాయకులు

హాలియా : గ్రూపు–1 పరీక్ష రద్దు లక్షలాది మంది నిరుద్యోగుల విజయమని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమల్ల వెంకటేష్ అన్నారు. గ్రూపు–1 పరీక్ష రద్దు చేయడం పట్ల బీఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ట్రెజరీ నర్సింహ, మహిళా కన్వీనర్ బైరాగి విజయ, వివిధ మండలాల అధ్యక్షుడు ముత్యాలు, ఆంగోతు శివ నాయక్, కొమ్ము రమేష్, జిల్లా మధు, నాయకులు ఏర్పుల నాగరాజు, తరి నగేష్, లింగాల ప్రభాకర్, సైదులు, నవీన్, వెంకట్, రాములు, సైదులు, గణేష్, కార్తీక్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా ఉంటే అరెస్టులు చేస్తారా?

మిర్యాలగూడ టౌన్ : నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం అడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిరుద్యోగులకు అండగా ఉండి దీక్ష చేస్తుంటే అక్రమంగా అరెస్టులు చేస్తారా అని బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ జాడీ రాజు అన్నారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్, నాగేశ్వర్‌రావు, కోటేష్, విశ్వనాథ్, శ్రీదేవి, స్వప్న పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలిగా భానుశ్రీ



నియామక పత్రం అందజేస్తున్న రుషికేశ్వర్‌రాజు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ సమాచార హక్కు, సలహా సహాయ, రక్షణ సమితి రాష్ట్ర కార్యనిర్వహాక సభ్యురాలుగా పట్టణానికి చెందిన సిలివేరు భానుశ్రీని నియమిస్తూ శుక్రవారం ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సిరికొండ రుషికేశ్వర్‌రాజు ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం నియామక పత్రాన్ని మిర్యాలగూడలో అందజేశారు. తన నియామకానికి అన్ని విధాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

విద్యార్థుల ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించాలి

మిర్యాలగూడ : విద్యార్థుల ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించాలని మానసికవేత్త జార్జి అన్నారు. శుక్రవారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల పేరెంట్స్ మీట్ నూకల వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ వేడుకల్లో సైకాలజిస్టు, మోటివేటర్ వి.జార్జి, వెలోసిటీ ఐఐటీ ఫౌండేషన్ డైరెక్టర్ బత్తెన సాయిప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్‌లు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని, వారి కోర్కెలు, అవసరాలను గుర్తించి వాటిని అందించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక పోటీలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పివికె.రామన్, అలోకిట్ ఇంటర్నేషనల్ సీనియర్ ప్రొడక్ట్ మేనేజర్ కె.ప్రమోద్ ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేత

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సహకారంతో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లను ఎంఈఓ బాలాజీ నాయక్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టాకూర్ బాలరాణి బాయి, అమ్మ స్వచ్ఛంద సంస్థ పౌండర్ టాకూర్ రాజారం సింగ్, ఐఎన్‌టీయూసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, నాయిని సంతోష్ కుమార్, చందనబోయిన కోటేష్, అంబటి ఉపేందర్, షేక్ మునీర్, అంబటి సైదులు ఉన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రికి వినతి

మిర్యాలగూడ టౌన్ : అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం కొత్తగూడెంలో ఒక కార్యక్రమానికి హాజరైన మంత్రి జగదీశ్‌రెడ్డికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు వినతులు ఇచ్చినా ఈ సమస్య నేటి వరకు పరిష్కారం కావడం లేదన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు ఖాజా హామీదుద్దీన్, జిల్లా అధ్యక్షుడు అయ్యూబ్, జి. వెంకన్న, సైదులు, సీనియర్ జర్నలిస్టులు మహేష్, నాజిముద్దీన్, తదితరులున్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఏవీఎన్‌రెడ్డి గెలుపుపై హర్షం



మిర్యాలగూడలో బాణసంచా పేల్చుతున్న బీజేపీ కార్యకర్తలు, నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద బాణాసంచాలు పేల్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ భూక్యావత్ రతన్ సింగ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, ఎడ్ల రమేష్, సత్యప్రసాద్, బంటు గిరి, పులి విద్యాసాగర్, నరేష్, నరేష్‌నాయక్, నాగేశ్వర్ రావు , తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తపస్ (టీపీయూఎస్) బలపర్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్.రెడ్డి గెలుపుపై ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కట్టబోయిన శ్రీనివాస్‌యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు కల్లాల సంతోష్‌రెడ్డి, లెండాల వినోద్, రాజశేఖర్, శ్రీనివాస్, గణేశ్, ధనుంజయ, నరసింహారెడ్డి, సైదులు, శ్రీధర్‌రెడ్డి, సురేష్, విష్ణు, అప్పం రమేష్, మమత, జ్యోతి, పారిజాత, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం దేవరకొండ పట్టణశాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య, వస్కు ల సుధాకర్, జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్, చండీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా : హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీపీయూఎస్ ప్రతిపాదించిన బీజేపీ అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డి గెలుపొందడంపై శుక్రవారం హాలియా పట్టణంలో టీపీయూఎస్ మండల నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆ సంఘం నాయకులు స్థానిక ఎమ్మార్సీ వద్ద స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గర్రం ప్రభాకర్‌రెడ్డి, అనుముల మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శ్రీహరి, సీనియర్ నాయకులు కె. దామోదర్ రెడ్డి, రేపాల అశోక్, గాయకవాడ అక్కయ్యబాబు తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మిర్యాలగూడ : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



మాడుగులపల్లి : ఉపాధ్యాయులుగా చిన్నారులు

మిర్యాలగూడ : పట్టణంలోని అభ్యాస్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులుగా, అధికారులుగా, రాజకీయ నాయకులుగా వివిధ పాత్రలను పోషించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్, చైర్మన్ వంగాల పుష్పలత నిరంజన్‌రెడ్డి విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, అనిత, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని ఆగామోత్కూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి చిన్నారులను ఉపాధ్యాయులు, అధికారుల వేషధారణలో అలంకరించి మురిసిపోయారు. పంచకట్టు, చీరకట్టులో చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ షకీరా, ఆశవర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, ఆయాలు పాల్గొన్నారు.